క్లుప్తంగా

మినీ ట్యాంక్ బండ్ పరిశుభ్రం



మొక్కకు నీళ్లు పోస్తున్నకమిషనర్ తిరుపతి

కోరుట్లటౌన్: స్వచ్ఛతా హీ సేవలో భాగంగా మున్సిపల్ ఆధ్వర్యంలో పట్టణంలోని మినీ ట్యాంక్‌బండ్ పరిసరాలు శుక్రవారం పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మొక్కలు నాటి, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ మహేశ్ రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు చరిత్ర తెలుసుకోవాలి



పొలస్తేశ్వర ఆలయం వద్ద విద్యార్థులు

జగిత్యాల: ప్రతీ ఒక్కరు చరిత్ర తెలుసుకోవాలని ప్రభుత్వ ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ అన్నారు. యువ టూరిజం క్లబ్ నేపథ్యంలో శుక్రవారం ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాల విద్యార్థులు పొలాస పొలస్తేశ్వరస్వామి ఆలయం, సమ్మక్క సారక్క ఆలయంతో పాటు, వివిధచారిత్రక విశిష్టత గల వాటిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లా గురించి ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలని, పొలాసకు ప్రత్యేకత ఉందని, అలాగే ఖిలాకు సైతం ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. ఈ టూరిజం క్లబ్‌లో విద్యార్థులకు చరిత్ర తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆడెపు శ్రీనివాస్, యువ టూరిజం క్లబ్ సమన్వయ కర్త మధుకర్, సుప్రియ, రజిత పాల్గొన్నారు.

హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి



బ్రిడ్జి పనులు పరిశీలిస్తున్న కృష్ణారావు

మల్లాపూర్: హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మండల కేంద్రం శివారులోని గుండంపల్లి రహదారిలో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. మండల కేంద్రానికి గుండంపల్లి, సాతారం గ్రామల ప్రజలు ఈ రహదారి గుండానే నిత్యం రాకపోకలు సాగిస్తారన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని, వెంటనే బ్రిడ్జి పనులు పూర్తి చేసేలా సదరు కాంట్రాక్టర్‌ను ఆదేశించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో నాయకులు అంతడుపుల నర్సయ్య, రాజోజి సదానందచారీ, ఏలేటి మహిపాల్‌రెడ్డి, నేమూరి భూమయ్య, వెంకట్‌రెడ్డి, బూస రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

విధులకు ఆటంకం కలిగిస్తున్నారని ఫిర్యాదు

జగిత్యాలరూరల్: జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని వీడియోలు, ఫొటోలు తీస్తూ వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నాడని ఓ వ్యక్తిపై శుక్రవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తాము విధులు నిర్వహిస్తున్న సమయంలో ఫొటోలు, వీడియోలు తీస్తూ విధులు నిర్వహించకుండా అడ్డుపడటంతో పాటు వ్యక్తిగత గోప్యతను దెబ్బతీస్తున్నాడని ఆరోపించారు.

ప్రైవేట్ ఆసుపత్రులు తనిఖీ



ఆస్పత్రిలో తనిఖీ చేస్తున్న వైద్యాధికారులు

కోరుట్ల: పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. మెట్‌పల్లి మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. ఆసుపత్రుల్లో రికార్డులు పరిశీలన,ఫీజుల వివరాలకు సంబంధించిన బోర్డులు పెట్టారా లేదా..?,బయో వేస్ట్ మేనేజ్‌మెంట్ పాటు తదితర విషయాలను తెలుసుకున్నారు. రోగుల వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా వైద్యాఆరోగ్య శాఖకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్లు ధనుంజయ్,అచ్యుత్‌రావు,తదితరులు పాల్గొన్నారు.



మెట్‌పల్లిలో నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే సంజయ్



ధర్మపురిలో నాయకుల నివాళి



రాయికల్‌లో నివాళి అర్పిస్తున్న పద్మశాలీలు



ఇబ్రహీంపట్నంలో నివాళి అర్పిస్తున్న అధికారులు



పెగడపల్లిలో నాయకుల నివాళి



మల్లాపూర్‌లో కాంగ్రెస్ నాయకుల నివాళి

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు స్ఫూర్తిదాయకం

జగిత్యాలరూరల్/ఇబ్రహీంపట్నం/మల్లాపూర్/రాయికల్/మల్యాల/పెగడపల్లి/ధర్మపురి/కథలాపూర్: స్వాతంత్య్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ కెరటం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు నివాళి అర్పించారు. అంగడి బజార్‌లోని ఆయన విగ్రహానికి జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత నివాళి అర్పించారు. మెట్‌పల్లిలో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ నివాళి అర్పించారు. స్వాతంత్య్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మల్యాల మండల కేంద్రంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో పద్మశాలీ నాయకులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో నివాళి అర్పిస్తున్న నాయకులు



సాక్షి స్పందన

మల్యాల: మండలంలోని మానాల గ్రామానికి వెళ్లేదారిలో ఎస్సారెస్పీ కాలువపై ఉన్న వంతెనపై ఇసుక పేరుకుపోయి గుంతలు పడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారనే సాక్షి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ సిబ్బందితో వంతెనపై ఇసుకను తొలగించారు. గుంతలను మట్టితో పూడ్చారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన సాక్షి దినపత్రికకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705346639, 9440061630, 9705346643

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

• ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాలరూరల్: మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం సోమన్‌పల్లి గ్రామానికి చెందిన మహిళా సంఘం సభ్యురాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకాన్ బ్యూటీ పార్లర్‌ను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం మహిళసంఘాల అభివృద్ధి కోసం మహిళా శక్తి అనే కార్యక్రమం ద్వారా బ్యాంక్ లింకేజీ, బ్యాంక్ రుణాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. మహిళా సంఘ సభ్యులు స్వయం ఉపాధి నెలకొల్పుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. యూబీఐ బ్రాంచ్ వారు జిల్లాలో లాకృతి దీదీ కార్యక్రమం కింద యూనిట్ కోసం రుణాలు అందించ నున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ రఘువరన్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.



బ్యూటీ పార్లర్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

సారంగాపూర్: మండలంలోని రేచపల్లి, పోతారం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు, బల్మూరి నారాయణరావు పాల్గొన్నారు.

ప్రతీ గడపకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

• చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల: కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతీ గడపకు సంక్షేమ పథకం అందించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పాలన సాగుతోందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.మండలంలోని రైతు వేదికలో శుక్రవారం వివిధ గ్రామాలకు చెందిన 75మందికి కల్యాణ లక్ష్మి చెక్కులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మునీందర్, మాజీ ఎంపీపీ ఆగంతపు రవళి, మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, శనిగరపు తిరుపతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

శరన్నవరాత్రోత్సవాలకు రావాలని ఎంపీకి ఆహ్వానం



ఎంపీని కలిసిన పద్మశాలీ సంఘం నాయకులు

కోరుట్ల: దుర్గా శరన్నవరాత్రోవాల్లో పాల్గొనాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను కోరుట్ల పద్మశాలీ కులోన్నతి సంఘ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎంపీ అర్వింద్‌ను నిజామాబాద్‌లో కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. పద్మశాలీ సంఘం కోటి నవదుర్గ శరన్నవరాత్రోత్సవాల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గుంటుక ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, కోశాధికారి రాజ్ కుమార్, రాష్ట్ర నాయకుడు రుద్ర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన జీవనశైలితో రోగాలకు దూరం

జగిత్యాల: నాణ్యమైన జీవనశైలి ద్వారానే రోగాలకు దూరంగా ఉంటామని విద్యార్థులు నేర్చుకోవాలని మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ అన్నారు. శుక్రవారం కళాశాలలో హెల్త్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై అమ్మే కాలుష్య పదార్థాలు స్వీకరించరాదని, ఆధునిక జీవనశైలిలో జంక్‌ఫుడ్ మొత్తానికే తీసుకోరాదన్నారు. డాక్టర్ వినీల మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థినుల్లో ప్రధానంగా థైరాయిడ్ హార్మోన్ల లోపాలు, వెంట్రుకలు రాలిపోవడం, ఉబకాయం, వివాహం తర్వాత గర్భాదారణ సమస్యలు రావాడనికి జీవన శైలియే కారణమన్నారు. అనంతరం విద్యార్థులకు వీడియో క్లిప్‌ల ద్వారా వివరించారు. కార్యక్రమంలో జీవశాస్త్ర విభాగాధిపతి నీరజ, క్లబ్ కార్యదర్శి శ్రీలత, డాక్టర్లు జమున, సుజాత, సునీత పాల్గొన్నారు.

పారిశుధ్యంపై విద్యార్థుల్లో అవగాహన పెరగాలి

జగిత్యాలరూరల్: పారిశుధ్యంపై విద్యార్థుల్లో అవగాహన పెరగాలని ఎంపీవో రవిబాబు అన్నారు. జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి మోడల్‌స్కూల్ విద్యార్థులకు సీజనల్‌వ్యాధులు, పారిశుధ్యంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి డిఫెన్స్ రక్షణ శాఖలో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ విభాగాల్లో ఉద్యోగాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగసుధారాణి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ పాల్గొన్నారు.

రైతు సమస్యలను పరిష్కరించాలి

మెట్‌పల్లిరూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సమస్యలను పరిష్కరించాలని రైతు ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. మెట్‌పల్లి మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.2 లక్షల రుణమాఫీ,ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా,క్వింటాల్ వరికి రూ.500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వచ్చేనెల 4న జగిత్యాల కలెక్టరేట్ ముట్టడి ఉందని, రైతులు భారీ సంఖ్యలో హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, రమేశ్ రెడ్డి, నరసింహారెడ్డి, రాజారెడి పాల్గొన్నారు.

ప్రవాసి ప్రజావాణి ప్రారంభోత్సవంలో నాయకులు

మేడిపల్లి: హైదరాబాద్ ప్రజాభవన్‌లో ప్రవాసి ప్రజావాణి ప్రారంభోత్సవంలో భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు,తెలంగాణ టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్ రెడ్డి పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రబాకర్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. గల్ఫ్ కార్మికు ఏళ్ల కల సాకారం కావడంతో సంతోషంగా ఉందన్నారు.

ఎంఈవోలకు సన్మానం

మేడిపల్లి: భీమారం హైస్కూల్‌లో జరిగిన రెండో ప్రాథమిక స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకి ముఖ్యఅతిథిగా హాజరైన మేడిపల్లి ఎంఈవో గంగుల నరేశం, భీమారం ఎంఈవో మధుసూదన్ రెడ్డి, మేడిపల్లి మండలం నుంచిడి కోరుట్ల మండలానికి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు పూర్ణచందర్‌ని భీమారం హైస్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో భీమారం హైస్కూల్ హెచ్ఎం జవ్వాజి అశోక్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ప్రైవేట్ ఆసుపత్రులు సేవాభావంతో వ్యవహరించాలి

మెట్‌పల్లి: ప్రైవేట్ ఆసుప్రతుల నిర్వాహకులు సేవాభావంతో వ్యవహరించాలని మేజిస్ట్రేట్ అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో శుక్రవారం మెడికేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మేజిస్ట్రేట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేజిస్ట్రేట్‌తో పాటు న్యాయవాదులకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి తదితరులున్నారు.

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ కార్యవర్గం

మెట్‌పల్లి: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గన్నారం నరసింహాచారి, ప్రధాన కార్యదర్శిగా చిటికేసి మహేశ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. అనంతరం వీరిని జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య, ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌రావు, లింబగిరి స్వామి తదితరులున్నారు.

ఉత్సవాలకు నిధులు కేటాయించాలని కమిషనర్‌కు వినతి

మెట్‌పల్లి: దసరా ఉత్సవాల నిర్వహణకు మున్సిపల్ నుంచి చెన్నకేశవనాథ ఆలయానికి రూ.2.50లక్షలు కేటాయించాలని శుక్రవారం కమిటీ సభ్యులు కమిషనర్ మోహన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సురేందర్, ఒజ్జెల బుచ్చిరెడ్డి, జక్కం బాబు, పొట్ట ప్రేమ్‌లు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసం

పెగడపల్లి:మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఆయా కేంద్రాల్లో చిన్నారులకు సామూహిక అక్షరభ్యాసం, అన్నప్రాసన, గర్భిణులకు శీమంతాలు, పౌష్టికాహారంపై ప్రతిజ్ఞలు చేయించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు మహేశ్వరీ, సుభద్ర, అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

కథలాపూర్: మండలంలోని తాండ్ర్యాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులు 110 మందికి కంటి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఇందులో 42 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించి, రేకుర్తి కంటి ఆసుపత్రికి బస్సులో తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని నిర్వాహకులు తెలిపారు.

ఎంఈవో దామోదర్‌రెడ్డికి సన్మానం

మల్లాపూర్ : మల్లాపూర్ మండల విద్యాధికారి(ఎంఈవో)గా బాధ్యతలు చేపట్టిన కే.దామోదర్‌రెడ్డిని శుక్రవారం మండల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

సారంగాపూర్: సారంగాపూర్ ఎంపీడీవో సీహెచ్ గంగాధర్ శుక్రవారం మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో పారిశుధ్య నిర్వాహణ, చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు అందుతున్న పౌష్టికాహారం, ఇతర సేవలపై అంగన్‌వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

బాపూజీ అడుగుజాడల్లో నడవాలి



బాపూజీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న అధికారులు

జగిత్యాల: బలహీనవర్గాల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి బాపూజీ అని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించారని, అందరూ ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి, ఏవో హన్మంతరావు, బీసీ వెల్ఫేర్ అధికారి సాయిబాబా, పంచాయతీ అధికారి రఘువరణ్ పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో మధుసూదన్, సిబ్బంది, జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో డీఎంహెచ్‌వో సమియొద్దీన్, ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, ఎంఈవో సత్యనారాయణ, వైద్య బృందం నివాలి అర్పించారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్, వైస్ ప్రిన్సిపాల్ ఆడెపు శ్రీనివాస్, సాయి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మల్లాపూర్: సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు ప్రబలకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్, మండల వైద్యాధికారి డాక్టర్ వాహిని అన్నారు. మండలంలోని కుస్తాపూర్‌లో శుక్రవారం నిర్వహించిన హెల్త్ క్యాంప్‌లో గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమల నివారణకు స్ప్రే చేయించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి, పీహెచ్‌సీ సీహెచ్‌వో రామ్మోహన్, హెల్త్ సూపర్‌వైజర్ ప్రభావతి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలి

మల్లాపూర్: విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను పెంచి ప్రాథమిక విద్య బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి(ఎంఈవో) కే.దామోదర్‌రెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం పిన్నం శెట్టి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చిట్టాపూర్ జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రాథమికస్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల వసతులు, సుశిక్షితులైన ఉపాధ్యాయులచే బోధన జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులకు ఎప్పటికప్పుడు నూతన విధానాలతో శిక్షణిస్తూ విద్యార్థులకు పాఠ్యపుస్తకములతో పాటు వర్క్ బుక్స్‌ను ప్రభుత్వం ఉచితంగానే పంపిణి చేయడంతో నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామన్నారు. విద్యార్థులకు 3ఆర్స్ నేర్పించేందుకు మెళకువలు వివరించామని తెలిపారు. సమావేశంలో రిసోర్స్ పర్సన్లు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జీవో 25ను రద్దు చేయాలని ఉపాధ్యాయుల నిరసన

పెగడపల్లి: జీవో 25ను రద్దు చేయాలని ప్రభుతాన్ని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ఎంఆర్సీ కార్యాలయం ఎదుట పెగడపల్లి స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి ముందు ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, పీఆర్సీ, పెండింగ్ డీఏలు చెల్లించాలని డిమాండ్ చేశారు. బీఎడ్ చేసిన వారికి పీఎస్ హెచ్ఎం ప్రమోషన్లు కల్పించాలని, పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని కోరారు. స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా పుప్పాల వినోద్

మల్లాపూర్: కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా మండలంలోని రాఘవపేటకు చెందిన పుప్పాల వినోద్, మండల ఉపాధ్యక్షుడిగా జకినంపెల్లి రాములును నియమిస్తూ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని హన్మాండ్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం వినోద్‌కి నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకుడు కొమిరెడ్డి కరం, ఓబీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొమిరెడ్డి విజయ్‌ఆజాద్, రాష్ట్ర కార్యదర్శి గౌనె ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బోయిని హన్మాండ్లు,నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

తపస్ అధ్యక్షుడిగా జీవన్

మల్లాపూర్: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మండల అధ్యక్షుడిగా దారవేని జీవన్ (యూపీఎస్-ఒబులాపూర్), ప్రధాన కార్యదర్శిగా లావుడ్య రాజు(పీఎస్-వాల్గొండ)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం తపస్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య, రాష్ట్ర పరిశీలకులు లింబగిరి స్వామి, వోడ్నాల రాజశేఖర్ సమక్షంలో మల్లాపూర్ మండల నూతన మండలశాఖ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తపస్ నాయకులు ప్రసాద్‌రావు, మహేశ్‌కుమార్, రవీందర్, నర్సయ్య, శోభరాణి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే సహకార సంఘం ధ్యేయం

రాయికల్: రైతుల సంక్షేమమే సహకార సంఘం ధ్యేయమని భూపతిపూర్ సింగిల్ విండో చైర్మన్ ఏనుగు ముత్యంరెడ్డి అన్నారు. మండలంలోని భూపతిపూర్‌లో శుక్రవారం సింగిల్ విండో చైర్మన్ ఏనుగు ముత్యంరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సహకార సంఘం ఆధ్వర్యంలో 216 మంది రైతులకు రూ.1,55,29,945 జమచేసినట్లు పేర్కొన్నారు. రైతులు తీసుకున్న రుణాలు వంద శాతం రికవరీ చేశామని, రైతులు రుణాలపై వడ్డీ చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎల్లాల చంద్రశేఖర్, వైస్ చైర్మన్ నాగుల మల్లయ్య, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు లాభాలు

జగిత్యాలరూరల్: ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు ఎన్నో లాభాలుంటాయని ఆయిల్‌పామ్ సాంకేతిక సలహాదారుడు డాక్టర్ వైఎస్.రంగనాయకులు అన్నారు. ఆయిల్‌పామ్ సాగుపై జగిత్యాల రూరల్ మండలంలోని పొరండ్లలో రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్‌పామ్ పంటసాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మేనేజర్ విజయభారత్, హరీశ్, అన్వేష్ పాల్గొన్నారు.

ప్రజ్ఞ గ్లోబల్ స్కూల్‌కు డైనమిక్ అవార్డు

జగిత్యాలరూరల్: మండలంలోని లక్ష్మీపూర్‌లో ప్రజ్ఞ గ్లోబల్‌స్కూల్‌కు డైనమిక్ అవార్డు అందుకున్నట్లు ప్రిన్సిపాల్ అనిల్ తెలిపారు. డైనమిక్ స్కూల్ ఎడ్యుకేషన్ అవార్డు 2024 హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనిల్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ జనగం అనిల్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ప్రజ్ఞ గ్లోబల్ స్కూల్ అవార్డు సొంతం చేసుకోవడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రాజశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో పోషకాహార మేళా

కథలాపూర్: మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండల స్థాయి పోషకాహార మేళా కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు వివిధ రకాల పోషకాహార పదార్థాలు తయారు చేసి ప్రదర్శించారు. మొదటగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వినోద్, ఎంపీడీవో శంకర్, వైద్యాధికారి సింధూజ, పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతం చేస్తున్న అధికారులు